# పెద్దత్త

తెలుగు కళాసమితి (న్యూజెర్సీ) ఉగాది మినీ కథల పోటీలో
రు . 300 గెలుపొందిన రచన



"అమ్మమ్మా! దా తొరగా బడికి వేళైపోతోంది. నన్ను దిగబెట్టాలి."

అయిదేళ్ళ శీను బూట్లతో రెడీగా నుంచున్నాడు గుమ్మం దగ్గర — వీపు మీద పుస్తకాల సంచీ మోస్తూ.

"వచ్చేస్తున్నారా బాబూ. ఇదిగో ఈ పిండి రోట్లో నుంచి తీసేసి..ఒక్క నిమిషం."

"మీరు లేవండి పెద్దత్తా! నేను తీసి రోలు కడిగేస్తాలెండి. ఆలస్యమైతే వాడు ఊర్కోడు."

"పదరా బాబూ. ఏదీ ఆ బేగ్ ఇలా ఇవ్వు."

* * *

"ఏవండీ! నూనె, కాఫీ గుండ అయిపోయాయి. అర్జెంటుగా కావాలి."

"అబ్బబ్బా! ఎన్ని సార్లు చెప్పినా కాస్త ముందు చూసుకోరేం? నాకో వేపు ఆఫీస్‌కి వేళై పోతోంది. ఇంకా స్నానమే కాలేదు. పెద్దత్తా మీరొక్కసారి కాస్త ఆ స్టోరుకెళ్ళొచ్చేద్దురూ.. .... ఏంటీ–వేన్నీళ్ళా? మీ కెందుకు నేను తోడుపుకుంటా గాని మీరు వెళ్ళి రండి బాబూ"... ఆమె మేనల్లుళ్ళు, మేనగోడళ్ళకే కాక ఆ ఇంటి అల్లుళ్ళకీ, కోడళ్ళకీ, వాళ్ల పిల్లలకీ, సమస్త బంధు వర్గానికి అందరికీ పెద్దత్తే.

ఎమ్. బాలాత్రిపురసుందరి

## రచయిత్రి స్వపరిచయం

పేరు: బాలాత్రిపుర సుందరి మల్లాప్రగడ. విద్యార్హత: బి.ఎస్‌సి., బి.ఎల్. రెండు సంవత్సరాల ప్రాక్టీసు రాజమహేంద్రిలో. శ్రీవారి ట్రాన్స్‌ఫర్ కారణంగా ప్రస్తుతం మకాం విశాఖ పట్నంలో. ఈ కథ రాయడంలో శ్రీవారి ప్రోత్సాహం, చిరంజీవులిద్దరి సహకారం ముఖ్యమైనవి. ఇదే తొలి రచన. చెత్తబుట్ట పాలైతే కలం సన్యాసం, ప్రచురింపబడితే కలం విన్యాసం చేద్దామనుకొని పంపిన కథ. కలం విన్యాసాలకే ఛాన్సిచ్చిన ఎడిటర్ గారికి, న్యాయ నిర్ణేతలకు థాంక్స్. పేరు పెట్టడం మరిచి పోయినా నామకరణం చేసిన న్యాయనిర్ణేతలకు మరిన్ని కృతజ్ఞ తలు.

—ఎం. బాలాత్రిపుర సుందరి,

విశాఖపట్నం



"అమ్మమ్మా! అమ్మ పనిలో వుంది కాని, నాకు చప్పున స్నానం చేయించేసెయ్. మళ్ళీమా ఫ్రెండ్స్ వచ్చేస్తారు ఆడుకోవడానికి"- ఏడేళ్ళ సుధ హడావుడి పెట్టేస్తోంది.

"ఇదిగో వదినా! నా స్నానం, పూజ అయిపోయాయి. మడినీళ్ళు తోడిపెట్టాను. మరి నేను మైలపడిపోతాను. ఈ వారికి పెట్టాను మడినీళ్ళు,నీ స్నాన మయ్యాక తీసుకో ఏం–రావే పాపా! నీళ్ళు పోస్తాను."

* * *

"వదినా ఏడున్నర అయిపోతోంది...మొదలు పెట్టేస్తారు హరికథ. అన్నయ్య భోజనం ఐపోయిందా! త్వరగా తెములు మరి. పద పద వేగిరం!" పెద్దత్త హడావుడికి సన్నగా నవ్వొచ్చింది రాజేశ్వరికి.

* * *

"ఇదుగో నిన్నట్నించీ ఆ మాత్రలేసుకుంటూనే వున్నావు, మూలుగుతూనే వున్నావు. మీ ఆయన మరీ మరీ చెప్పాడు, ఇవ్వాళ నిన్ను డాక్టరు దగ్గిరికి తీసికెళ్ళమని! లే మరి."

"ఉండండి పెద్దత్తా, ఈ రోజు చూసి రేపు వెళ్దాంలెండి."

"నాకదేం తెలీదు. మీ ఆయన ఆఫీసు నుంచొచ్చి నన్నడుగుతాడు. పదమ్మా లే మరి! ఏ చీరె ఇవ్వను? బాత్‌రూంలో వేన్నీళ్ళు పెట్టాను. మొహం కడిగిస్తాను,మెల్లగా లేచిరా."

* * *

"ఏమడమ నాయినా బెణికిందన్నావు. ఇలా రా ఈ అమృతాంజనం కాస్త రాయనీ. ఈ నర మేనా..."

"ఊ... అబ్బ! హాయిగా వుందండీ మీరలా రాస్తుంటే పెద్దత్తా."

* * *

"ప్రియమైన నాన్నగారికి,

అంతా క్షేమం. ఈ మధ్య పిల్లలిద్దరికీ ఒంట్లో బావులేదు. ఇద్దరితో ఇంటిపనీ చేసుకోలేక పోతున్నాను. సాయంగా ఎవరైనా ఉంటే బాగుం టుంది. పెద్దత్తని కొన్నాళ్ళు నా దగ్గిరికి పంపండి...

వుంటాను.

మీ కుమార్తె..."

"ఇదిగో! ఏవేవ్! చెల్లి ఏదీ — చిట్టి తల్లి ఉత్తరం రాసింది...

* * *

కేలండర్ మారిపోయింది.

"అమ్మా! బడికి దిగబెట్టవే."

"పెద్దవాడివవుతున్నావ్. ఆ మాత్రం వెళ్ళ




లేవా? పద రోడ్ క్రాస్ చేయిస్తా, వెళ్ళిపోదువు గాని-" భుజానికి బ్యాగ్ తగిలించుకుని అడుగు లేశాడు శీను.

* * *

"ఏమండీ! పంచదార ఇస్తున్నారట రేషన్లో. "అబ్బ నాకు వీలవదు. ఈ రోజు నీవే ఎలాగో తెచ్చుకో."

* * *

"అమ్మా త్వరగా రావే, నీళ్ళు పొయ్యి."

"ఏమిటా తొందర? ఆదివారమేగా! చేతిలో పని అవనీ. ఆటలకేగా ఆ ఉరుకులూ పరుగు లూను! కాస్సేపాగితే మరేం ఫర్వాలేదు" చిక్క మొహం వేసింది సుధ.

* * *

"ఉస్! అబ్బా! ఈ మడి నీళ్ళు కాదు గాని ఇం చిన్న గిన్నెలతో నైనా తోడుకుని ఆ మెట్లన్నీ ఎక్కి తీసికొచ్చేప్పటికి ప్రాణం పోతోంది."

* * *

"అబ్బా ఈ నడుం నెప్పి గుంజేస్తోంది. ఎ రన్నా అమృతాంజనం రాస్తే బాగుండును! పెద్దత్త అంత చక్కగా ఎవ్వ రాయగలరు?"

* * *

ప్రియమైన నాన్నగారికి,

నాకు ఒంట్లో కొంచెం నీరసం వుంటోంది. అమ్మని సాయానికి పంపగలరా! అవ వచ్చేస్తే వదిన ఒక్కర్తే పిల్లలతో చేసుకోగలదా పెద్దత్త వున్నప్పుడయితే...

గోడకి తగిలించిన నిలువెత్తు ఫోటో లో పెద్దత్త అన్నీ మౌనంగా చూస్తు న్నారు.

* * *

తెలుగుదేశంలో, మధ్య తరగతి కుటుంబాల చిన్న చిన్న ఇబ్బందుల నుంచీ పెద్ద కష్టాల వరకు అన్నిటికీ తామై వె నక నిలబడి నిశ్శబ్దంగా శ్రమ పెద్దత్తలు తప్పకుండా ప్రతి కుటుంబంలో ఇం మించు వుంటారు. వారి శ్రమశక్తికి ఖరీదు క షరాబు లెవరూ లేరు, ఉండరు,ఉండబోరు. విల కట్టలేని శ్రమ వాళ్ళది. అలాటి వారికి నా జోహా